17వ వసంతంలోకి
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
ఆదివారం 7 ఏప్రిల్ 2024 పేజీలు 8

# అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చింది కేసీఆర్

- పద్మారావు గౌడ్
- కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గ్యారెంటీలు అమలు చేయలేదు, కరెంటు, మంచినీటి సమస్య ఉంది : తలసాని శ్రీనివాస్ యాదవ్



డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సికింద్రాబాద్ బి.ఆర్.ఎస్ పార్టీ ఎం.పి అభ్యర్థి పద్మారావు గౌడ్‌కు మద్దతు గా మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో సనత్ నగర్ నియోజకవర్గ సన్నహాక సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సికింద్రా బాద్ పార్లమెంట్ అభ్యర్థి పద్మారావు గౌడ్, మాజీమంత్రి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సికింద్రాబాద్ పార్లమెంట్ ఎం.పి అభ్యర్థి పద్మారావు గౌడ్ మాట్లాడుతూ శాసనసభ ఎన్నికలు హైదరాబాద్ నగరం నుంచి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు అందరు గెలిచారు. అదే ఊపుతో సికింద్రాబాద్ పార్లమెంట్ గెలవాలి.మన ప్రభుత్వం ఉన్నప్పుడు కేసీఆర్ కేవలం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే నియోజవర్గాలకే నిధులు కాకుండా ఎన్ని పార్టీల ఎమ్మెల్యేలు నియోజవర్గాలకు అభివృద్ధికి నిధులు కేటాయించారు. కేసీఆర్ అభివృద్ధికి ప్రాదాన్యాత ఇచ్చారు.

మిగతా 2లో

### ఈటల, పట్నం సునీతలు

## పదవుల కోసం రాజకీయాలు

### ప్రజల ప్రయోజనాల కోసం కాదు...

పార్టీ మారింది మేయర్, కార్పొరేటర్లు మాత్రమే
క్యాడర్ కాదు : ఎమ్మెల్యే కేపీ



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కొంతమంది పదవుల కోసమే రాజకీయాలు చేస్తున్నారు తప్పా ప్రజల ప్రయోజనాల కోసం కాదని, పార్టీ మారింది మేయర్, కార్పొరేటర్లు మాత్రమే.. క్యాడర్ కాదని, ప్రజల వెంట.. పార్టీ శ్రేణుల వెంట.. టిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు వెన్నంటి ఉంటుందని ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. శనివారం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ నాయకుల, కార్యకర్తల విస్తృాఎత స్థాయి సమావేశానికి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద, బిఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ రాబోయే 35 రోజులు మనకు ఎంతో కీలకమని గత పదేళ్లలో చేపట్టిన అభివృాఎద్ధిని, సంక్షేమాన్ని ప్రతి ఒక్కరికి వివరిస్తూ ప్రతి నాయకుడు ఇంటింటికి తిరుగుతూ ఓటర్లకు వివరించాలన్నారు. రెండు జాతీయ పార్టీలు ప్రజల బాగోగులు పట్టించుకోవని వారు ఏ పనిచేయాలన్నా ఢిల్లీ నుంచి ఆదేశాలు రావాలన్నారు. రాష్ట్రాల అభివృాఎద్ధి జాతీయ పార్టీలతోనే

మిగతా 2లో

# కంటోన్మెంట్ అభ్యర్థిగా శ్రీ గణేష్

## అధికారికంగా ప్రకటించిన ఏఐసిసి



డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్: కంటోన్మెంట్ నియోజకవర్గం అభి వృద్ధికి కృషి చేస్తూ ప్రజలకు అంకితభావంతో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతా భావంతో ఉంటానని కంటోన్మెంట్ నియోజ కవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా తనను అధి ష్టాన వర్గం ప్రకటించినందుకు సంతో షంతో పాటు కృతజ్ఞతలు వ్యక్తం చేస్తు న్నట్లు ఆ పార్టీ అభ్యర్థి శ్రీ గణేష్ పేర్కొన్నారు. కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా శ్రీ గణేష్ ఏఐసీసీ అధిష్టానం టికెట్ ప్రకటించింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆలిండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియాగాంధీ గారు, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతోపాటు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, కంటోన్మెంట్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి మైనంపల్లి హనుమంతరావు ,వెన్నెల గద్దర్, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు వ్యక్తం చేశారు .

మిగతా 2లో

### ప్రభుత్వ ఆసుపత్రిల్లో రోగులకు

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

### -జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సంబంధిత ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు వైద్యంకోసంవచ్చే రోగులకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని,ఆసుపత్రికివచ్చే ఆవుట్ పేషంట్‌లలో అత్యవసరంగా ప్రత్యేక చికిత్సలు అవసరంం ఉన్న వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి ఆదేశించారు.

మిగతా 2లో



# అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చింది కేసీఆర్

**మొదటి పేజి తరువాయి :** నగరంలో ఒక్క ఎమ్మెల్యే ఎప్పుడు ఏ పార్టీలో ఉంటాడు తెలియదు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరుతాడు దానం నాగేందర్. హైదరాబాద్ నగరంలో బలమైన శక్తిగా బిఆర్ఎస్ ఉంది. సికింద్రాబాద్ పార్లమెంట్ సీట్ బిఆర్ఎస్ గెలిస్తే కేంద్ర కాబినెట్ మంత్రిని ఓడించిన చరిత్ర మనకే దక్కుతుంది. కాంగ్రెస్ చెప్పిన స్కీమ్ లను అమలు చేయకపోతే ప్రజాక్షేత్రంలో నిలదీస్తాం. ప్రభుత్వంలో ఉన్నప్పుడు కన్నా ప్రతిపక్షంలో ఇంకా బాగా పని చేస్తాం.కార్యకర్తలకు అందరికి అవకాశలు దొరుకుతాయి. మేము కూడా సామాన్య కార్యకర్తలమే... మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ కరెంట్, మంచినీటి ఇబ్బందులు చాలా ఉన్నాయి .ఆరు గ్యారింటీలును ప్రభుత్వం అమలు చేయలేదు. ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం పైన చాలా కోపంగా ఉన్నారు.కేసీఆర్ గారు జిల్లాలు పర్యటనకు వెళ్ళినప్పుడు రైతులు కాంగ్రెస్ ప్రభుత్వం పైన ఎంత కోపంగా ఉన్నారు తెలుస్తుంది.పద్మారావు గెలుపు కోసం మనం పని చేయాలి. గతంలో కేసీఆర్ గారు తీసుకోచ్చిన పథకాలు ప్రజలకు గుర్తు చేయాలి.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం వైపల్యం ప్రజలోకి తీసుకొని వెళ్ళాలి. సనత్ నగర్ చరిత్రలో ఎన్నడు జరగనటువంటి అభివృద్ధి జరిగింది. మనమనందరం సైనికులుగా పని చేసి పద్మారావు గౌడ్ గెలుపు కోసం పని చేయాలి. రకాలరకలాగా ప్రచారాలు జరుగుతాయి వాటిని పట్టించుకోవద్దు, ప్రభుత్వాలు మారినప్పుడు ఇలాంటివి సహజం. ఈ కార్యక్రమంలో సనత్ నగర్ నియోజకవర్గ అన్ని డివిజన్ ల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**మొదటి పేజి తరువాయి :** శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ వైద్యులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశంలో ప్రత్యేకంగా ఆసుపత్రుల్ల సర్జరీలు,డెలివరీలు,బయో మెట్రిక్ విధానం,సానిటేషన బార్కస్,కమాటీపురా,డబీర్‌పురా ఇంకోక వంద పడకల ఆసుపత్రుల నిర్మాణాలు తదితర అంశాలపై ప్రత్యేకంగా సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టరు సమీక్షించారు. వంద పడకల ఆసుపత్రులుగా మంజూరు అయిన సి.హెచ్.సి. బాస్కస్,కమాటీపురా, డబీర్‌పురా భవన నిర్మాణాల పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో బయో మెట్రిక్ అటెండెన్స్ తీసుకోవాలని, ఆసుపత్రుల్లో పారిశుద్ధ్య సిబ్బందికి సరియైన సమయంలో జీతాలు ఇవ్వలేని ఏజెన్సీలకు తగిన షోకాస్ నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. డెంటల్ చైర్స్ అవసరం ఉన్న ఆసుపత్రులకు సరఫరా చేయాలని, బి. ఆర్.కె. భవన్‌లోని సివిల్ సప్లయ్ డిస్పెన్సరీలను సెక్రెటరియేట్‌కు షిఫ్ట్ చేయాలన్నారు. ఖైరతాబాద్‌లో ఉన్నా హెచ్.ఎస్. ఆసుపత్రిని బి.ఆర్.కె. భవన్కు షిఫ్ట్ చేయాలని, అంబర్‌పేట్ ఆసుపత్రిలో ఉన్న డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని,ఆరోగ్యశ్రీల ఆరోగ్య మిత్రులు లేని చోటా ఆరోగ్య మిత్రులను నియమించాలని సూచించారు. ఆసుపత్రిలో కావల్సిన పరికరాలకోసం ఆసుపత్రిలోను ఖాళీగానున్న డాక్టర్ల పోస్ట్‌ల్లో వేరే ఆసుపత్రిలోని డాక్టర్లను,ఓ.డి.పై బదిలీ చేయుటకు ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టరు ప్రత్యేకంగా డి.సి.హెచ్.ఎస్.ను ఆదేశించారు. ఈ సమావేశంలో డి.సి.హెచ్.ఎస్. డా. ఏ. సునీత, డి.హెచ్. కింగ్‌కోఠి మెడికల్ సూపరింటెండెంట్ డా. రాజేంద్రనాథ్,ఏ.హెచ్. నాంపల్లి డా. పి. సునీత, ఏ.హెచ్. మలక్‌పేట్ డా. త్రిలోక్ శ్యామ్,ఏ.హెచ్. గోల్కొండ డా. మహ్మద్ మజహర్‌ఉల్లా,సి.హెచ్.సి. బార్కస్ డా. బి. ఉమాదేవి,డా. కలీం,డా. దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈటల, పట్నం సునీతలు పదవుల కోసం రాజకీయాలు

**మొదటి పేజి తరువాయి :** వేగవంతంగా జరుగుతుందని దీనికి నిదర్శనం గత పది ఏళ్లలో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అభివృఎద్దే సాక్ష్యమన్నారు. అనంతరం ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పదేళ్ల క్రితం కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో బురద మయమైన రోడ్లు, మంచినీటి సరఫరా, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ లేకుండా అస్తవ్యస్తంగా ఉండేదని గత పదేళ్ల కాలంలో ఎమ్మెల్యే వివేకానంద 6000 కోట్ల నిధులతో నియోజకవర్గాన్ని ఎంతో అభివృఎద్ధి చేశారని, ఇప్పుడు కత్బుల్లాపూర్ అంటే అభివృఎద్ధిలో నెంబర్ వన్ స్థానంలో నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్లు మేకల వెంకటేశం, బాలాజీ నాయక్, ఆగం రాజు, కాసాని సుధాకర్, రాఘవేందర్ రావు, రవి కిరణ్, రజిత రవికాంత్, జ్యోతి నరసింహారెడ్డి, బొర్ర దేవి చందు, శనిగల ప్రణయ ధనరాజ్ యాదవ్, గాజుల సుజాత, పైడి మాధవి, కొలన్ సునీల్ రెడ్డి, విజయలక్ష్మి సుబ్బారావు, కో-ఆప్షన్ సభ్యులు వీరేష్, చంద్రగిరి జ్యోతి సతీష్, మేడ్చల్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, దుండిగల్ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జస్వంత్, నాగేష్, బొబ్బ శ్రీనివాస్, శ్రీకర్ గుప్తా, నరసింహ రాజు, బిక్షపతి, స్టాలిన్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, కొండా వేణుగోపాల్, మధుసూదన్, మురళి యాదవ్, రామకృాఎష్ణ, కదరయ్య, కొలన్ సత్తిరెడ్డి, విజయ్ కుమార్, విజయ రవీందబ్రాబు, ఏనుగుల రాజశేఖర్ రెడ్డి, బిక్షపతి, అశోక్, ముత్యాలు, యూత్ అధ్యక్షులు ప్రవీణ్ గౌడ్, షేక్ ఖాన్, నబీ, సలీం, కుమార్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు అర్పిత, నాయకురాలు నర్మదా, స్వర్ణ, రోహిణి, నాయకులు సాంబశివరెడ్డి, వీరుడు యాదగిరి, డి. స్వామి, అజయ్ వర్మ, దివాకర్ రెడ్డి, చంద్రయ్య, యూత్ నాయకులు ఆనంద్ రెడ్డి, కే.క్రిష్ణ, అనుబంధ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## బిజెపి ఎప్పుడు ప్రజల పక్షాన ఉండే పార్టీ : భరత్ సింహారెడ్డి



జీడిమెట్ల మేజర్ న్యూస్ : భారతీయ జనత పార్టీ ఎప్పుడు ప్రజల పక్షాన ఉండే పార్టీ అని, దేశం కోసం ధర్మ కోసం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రధాని మోదీ కృాఎషి చేస్తున్నట్లు చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి వివరించారు. శనివారం భారతీయ జనత పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి అయోధ్య నగర్ లో 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి బీజేపీ జెండాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గెలువు కోసం ప్రతి ఒక్కరూ కృాఎషి చేయాలని సూచించారు. ఈ పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలంతా కూడా భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వులి బలరాం, వెంకటేశ్వర రెడ్డి, వెంకట్ రెడ్డి, నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్, పద్మా రెడ్డి, నందు గౌడ్, శ్రావణ్ గౌడ్, సందీప్ గౌడ్, కూన మహేష్ గౌడ్, నాగదీప్ గౌడ్, అర్జున్ ముదిరాజ్, లక్ష్మి, పద్మా, వనజ, అనిత, లక్ష్మి, వాని, అంజయ్య, సింహాద్రి, వర్మ, మహేష్, ఈశ్వర్, శివ, సుదర్శన్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ అభ్యర్థిగా శ్రీ గణేష్

## అధికారికంగా ప్రకటించిన ఎఐసిసి

**మొదటి పేజి తరువాయి :** ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థిగా గతంలో పనిచేసే ఉండటంతో ఆయనకు సంపూర్ణంగా పూర్తిగా అవగాహన ఉందని దీంతో నియోజకవర్గం అభివృద్ధికి వీలవుతుందని నిధులు రిలీజ్ చేయడంలోగాని సమస్యల మీద అడిగిన వెంటనే ముఖ్యమంత్రికి కూడా అవగాహన ఉండటంతో సులభతరంగా అభివృద్ధి సాధించే వీలుందని ఆయన అన్నారు. కంటోన్మెంట్ ప్రజలకు సేవా భావంతో ముందుకు వచ్చిన నాకు ఈ ఒకసారి 30వేల మెజార్టీతో విజయాన్ని చేకూర్చి ముఖ్యమంత్రికి గిఫ్టుగా ఇవ్వాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.

# నరేంద్రమోడీ నాయకత్వంతోనే దేశ సంక్షేమం

## బిజెపి మల్కాజ్‌గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః భావి తరాల భవిష్యత్ కోసం, దేశ సంక్షేమం కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోఢీని ప్రధానిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని భారతీయ జనతా పార్టీ మల్కాజ్‌గిరి పార్లమెంట్ జయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ అన్నారు. హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి ఆదేశాల మేరకు హయత్‌నగర్ డివిజన్ బిజెవైఎం అధ్యక్షులు ఎర్ర ప్రేమ్ ఆధ్వర్యంలో బిజెపి ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న బండారి భాస్కర్ పార్టీ జెండాను ఆవిష్కరించి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 4 వందల స్థానాలు సాధించే దిశగా పార్టీ పయనిస్తుందని అందులో మన మల్కాజ్‌గిరి పార్లమెంట్ కచ్చితంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎర్రవెల్లి సత్యనారాయణ, బండారి శ్రీను, వస్పరి వెంకటేష్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమరుల స్పూర్తితో దేశ సంక్షేమం కోసం యువత ముందుకు సాగాలి

## అఖిల భారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాథం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః దేశ స్వాతంత్ర్యంతో పాటు దేశ అభ్యున్నతి కోసం పోరాడిన మహనీయులను స్పూర్తిగా తీసుకొని నేటి యువత దేశాభ్యున్నతికి, మంచి సమాజ నిర్మాణానికి కృషి చేయాల్సిన అవసరం ఉందని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం ఆకాంక్షించారు. శుక్రవారం డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని ఎల్బీనగర్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ల విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా జగన్నాదం మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వాతంత్ర్య భారతదేశంలో నేటికి అనేక వర్గాలు ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో అత్యంత వెనుకబడి ఉన్నాయన్నారు. ప్రజల్లో కొంత మేర రాజకీయ చైతన్యం కల్గినా కూడా పాలకుల స్వార్ధ రాజకీయాల కారణంగా అణగారిన వర్గాలు అభివృద్ధికి దూరంగా ఉన్నాయని, అన్ని రర్గాల అభివృద్ధి కోసం, మంచి సమాజ నిర్మాణం కోసం యువత ముందుకు రావాలని జగన్నాదం అశాభావం వ్యక్తం చేశారు.

# ఘనంగా సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**● జిమ్మల దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదర్శ వృద్ధాశ్రమంలో అన్నదానం ● వృద్ధులకు మిఠాయిలు, పండ్లు పంపిణీ**



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః కాంగ్రెస్ పార్టీ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి జన్మదిన వేడుకలను జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో ఘనంగా నిర్వహించారు.

జవహర్‌నగర్ పట్టణ సీనియర్ నాయకులు జిమ్మల దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం బాలాజీనగ ర్‌లోని ఆదర్శ వృద్ధాశ్రమంలో నాయకులు పసుపులేటి వీరభాస్కర్‌రావు, శ్రీనివాస్‌లతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు, పండ్లు వృద్ధులకు అందజేసి అన్నదానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... హరివర్ధన్‌రెడ్డి నిండు నూరేళ్లు జీవించి, సంపూర్ణ ఆరోగ్యముతో ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. పేదప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నా రని, జవహర్ నగర్‌లోని అన్ని డివిజన్‌ల ను అన్ని రంగాల్లో అగ్రగామీగా తీర్చిదిద్దడమే తన ప్రత్యేక ధ్యేయమ న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండడం తో సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించి ప్రభుత్వం నుంచి అతధిక నిధులను వెచ్చించి కార్పోరేషన్‌ను



ఆదర్శంగా తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలోనాయకులు అనంతలక్ష్మి, కిరణ్, నర్సింగ్, అరుణ్, నాగరాజు, శ్రీనివాస్, మొగిలిపాక వెంకటేష్, ఎనుగు బాల్‌రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 11న ప్రతి గల్లీలో పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**● జ్యోతిరావు పూలే కు భారతరత్న ప్రకటించాలి ● 197వ జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ**

**● ఓబీసీ సెంట్రల్ కమిటీ చైర్ పర్సన్ ఎం భాగ్యలక్ష్మి విజ్ఞప్తి**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ఈనెల 11న రాష్ట్రంలోని ప్రతి గల్లీలో వేడుకగా జరుపుకోవాలని ఓబీసీ సెంట్రల్ కమిటీ చైర్ పర్సన్ ఎం భాగ్యలక్ష్మి పిలువునిచ్చారు. ఈ మేరకు కోటి లోని హనుమాన్ టేక్డి , బీసీసీఈ కార్యాలయంలో బీసీ నాయకులతో కలిసి జయంతి ఉత్సవాల పోస్టర్ను ఎం భాగ్యలక్ష్మి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మహాత్మ జ్యోతిరావు పూలే కు భారతరత్న ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆనాటి సమాజంలో ఉన్న అంటరానితనం, కుల వివక్ష పై నిరంతరం పోరాటం సాగించిన మహనీయుడన్నారు. మహిళలోద్ధరణ కోసం మహిళా విద్యకు తన సతి అయిన సావిత్రిబాయి పూలేతో చదువులను చెప్పించిన గొప్ప సంఘసంస్కర్త అని గుర్తు చేశారు. అగ్రకుల సమాజం నుంచి అవమానాలు ఎదుర్కొని దళిత, బహుజన మహిళ అభ్యుదయానికి నిరంతరం కృఎషి జరిపిన మహాత్ముడు అన్నారు. ఈనెల 11న మహాత్ముని జయంతి వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా పండుగల జరుపుకోవాలని బీసీ సమాజానికి ఎం భాగ్యలక్ష్మి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సలహాదారులు చిన్నయ్య, రాష్ట్ర అధ్యక్షులు కాదూరి అచ్చయ్య, ప్రధాన కార్యదర్శి ఎస్ రవికుమార్, ఉపాధ్యక్షులు రచ్చ శ్రీనివాస్, అల్వాల సువర్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ కోట అర్చన నేత ,మహేష్ గౌడ్, కురుమ మహిళా సమితి అధ్యక్షురాలు బి లలిత కురుమ, డి పద్మ గౌడ్, గంగపుత్ర సంఘం అధ్యక్షురాలు కట్టారి లలిత, పాల్వాయి శ్రీనిధి, రాష్ట్ర కన్వీనర్ చిట్యారి అంబిక తదితరులు పాల్గొన్నారు.

# గీతం అధ్యాపకుడికి సెర్చ్ పరిశోధనా ప్రాజెక్టు

హైదరాబాద్ మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్ సుధాకర్ సింఘూకు భారత ప్రభుత్వ శాస్త్ర, సాంకేతిక విభాగానికి చెందిన పరిశోధనా బోర్డు (సైన్స్, భూగర్భ జలాల అంచనా కోసం పరిశోధనా ప్రాజెక్టును మంజూరు చేసింది. ఈ విషయాన్ని సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ సీహెచ్. అఖిలేష్ శనివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.'చత్తీస్ గఢ్,మధ్య భారతంలోని రాయపూర్ జిల్లాలో భూగర్భ జలాల కృఎత్రిమ మేథ మెషిన్ లెర్నింగ్ ఆధారిత గుణాత్మక, పరిమాణాత్మక అంచనా పేరిట చేపడుతున్న ఈ ప్రాజెక్టుకు సెర్చ్ తగిన పరిపాలనా అనుమతులను మంజూరు చేసినట్టు ఆయన వివరించారు. 36 నెలల కాల వ్యవధి గల ఈ ప్రాజెక్టుకు రూ.32,03 లక్షల గ్రాంటును మంజూరు చేసినట్టు తెలిపారు. నీటి వనరుల నిర్వహణ సవాళ్లను పరిష్కరించడంలో, ఈ ప్రాంతంలో స్థిరమైన భూగర్భ జలాల వినియోగాన్ని నిర్ధారించడంలో ప్రాజెక్టు కీలక భూమిక పోషించనుందన్నారు. ఈ పరిశోధనలో సాయపడేందుకు గాను జూనియర్ రీసెర్చ్ ఫెలో (జేఆర్ఎఫ్) అవసరం ఉందని, వాటర్ రిసోర్సెస్ లేదా పర్యావరణ ఇంజనీరింగ్ లో



ఎంఈ/ఎంటెక్ డిగ్రీతో పాటు గేట్ అర్హత సాధించిన వారికి ప్రాధాన్యం ఉంటుందని డాక్టర్ అఖిలేష్ పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం 782 823 4148ను సంప్రదించాలి లేదా . కు ఈ-మెయిల్ చేయాలని సూచించారు. భారత శాస్త్ర-సాంకేతిక విభాగం నుంచి పరిశోధనా ప్రాజెక్టు పొందిన డాక్టర్ సింఘూను గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి, అసోసియేట్ డైరక్టర్ ప్రొఫెసర్ ఎన్. సీతారామయ్య తదితరులు అభినందించి, గడువులోగా పరిశోధ నను పూర్తిచేయమని సలహా ఇచ్చినట్టు ఆప్రకటన లో పేర్కొన్నారు.

# యూసఫ్ గూడాలో బిజేపీ ఆవిర్భావ దినోత్సవం

జుబ్లీహిల్స్: మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీజేపీ కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం యూసఫ్ గూడ డివిజన్ బూత్ నెంబర్ 216 లో బూత్ అధ్యక్షులు రాజారాం ఆధ్వర్యం లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యాతిదిగా బీజేపీ జిల్లా కార్యదర్శి ప్రేమ్ కుమార్ హాజరయ్యారు. కార్యక్రమం లో బూత్ జనరల్ సెక్రటరీ హనుమంతు నాయిక్, కిషోర్, రఘుపతి జీవిక తదితరులు పాల్గొన్నారు.



# ఆప్ నిరాహార దీక్షకు ఆహ్వానాలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ ఆద్వర్యంలో అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు కు నిరసనగా దేశవ్యాప్తంగా నిరాహార దీక్ష లో భాగంగా, ధర్నా చౌక్, ఇందిరాపార్కు వద్ద ఏప్రిల్ 7న ఉ: 11గం,లకు దీక్ష చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ జనం సమితి అధ్యక్షుడు కోదండరాం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావు, సిపియం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జి నరసింహారావు లను కలిసి ఆహ్వాన పత్రాలను ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ , కోర్ కమిటి సభ్యులు బుర్రా రాములు గౌడ్, పార్టీ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి నర్సింగ్ యమునా గౌడ్, సోషల్ మీడియా ఇంచార్జీ సోషేల్ మరియు శివాజీ లు అందచేశారు.

## సినీ ప్రొడక్షన్ యూనియన్ కోశాధికారిగా నామినేషన్ వేసిన పుట్టా ప్రసాద్ బాబు

**కోలాహలంగా నామినేషన్ ప్రక్రియ**



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; తెలుగు సినీ అండ్ టీవీ డిజిటల్ ఫ్లాట్ ఫార్మ్ ప్రొడక్షన్ సెట్ అసిస్టెంట్స్ యూనియన్ కోశాధికారిగా యూనియన్ సీనియర్ సభ్యులు, నాయకులు పుట్టా ప్రసాద్ బాబు శనివారం వెంకటగిరి తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కార్యాలయం లో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ కోశాధికారి సురేష్ కి నామినేషన్ పత్రాలు అందజేశారు. ప్రసాద్ బాబు కి మద్దతుగా అనేక మంది సభ్యులు కోలాహలంగా నామినేషన్ ప్రక్రియలో పాల్గొన్నారు. ప్రసాద్ బాబు నామినేషన్ లాంఛనమేనని పలువురు సభ్యులు అభిప్రాయపడ్డారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఓబిసి కేంద్ర కమిటీ చైర్‌పర్సన్ కె. భాగ్యలక్ష్మి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మహత్మా జ్యోతిరావు పూలే అంటరానితనం,కుల వ్యవస్తను నిర్మూలన,మహిళల ఉద్ధరణకు,మహిళా విద్యాకు ఏనలేని సేవలు అందించిన గొప్ప సంఘ సంస్కర్త అని,ఆయన సేవలను గుర్తించి,కేంద్ర ప్రభుత్వం భారత రత్న అవార్డును ప్రకటించాలని ఓ.బి.సి. కేంద్ర కమిటీ చైర్‌పర్సన్ ఎం. భాగ్యలక్ష్మి డిమాండ్ చేశారు. శనివారం మధ్యాహ్నం అబిడ్స్ హనుమాన్ టెక్డీలోని బి.సి.సి. భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ నాడు సమాజంలో ఎన్నో అవమానాలను ఏదుర్కొని,దళిత,బహుజన,మహిళా అభ్యున్నతికి ఏనలేని కృషి చేసిన నిరంతర జ్యోతి మహత్మా జ్యోతిరావు పూలేఅని ఆమె గుర్తు చేశారు. ఈనెల 11వ తేదిన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పూలే జయంతి వేడుకలను ప్రతి గల్లీల్లో పెద్ద ఏత్తున నిర్వహించాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రారంభంలో భాగ్యలక్ష్మి ప్రత్యేకంగా కేంద్ర కమిటీ సలహాదారులు చిన్నయ్య,రాష్ట్ర అధ్యక్షులు కారూరి అచ్చయ్య,ఉపాధ్యక్షులు రచ్చ శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి ఎస్. రవికుమార్,అల్వాల సువర్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ కోటా అర్చన నేత,నూతి మహేష్‌గౌడ్,కురుమ మహిళా సమితి అధ్యక్షులు బి. లలితా,డి. పద్మ గౌడ్,గంగా పుత్ర సంఘం అధ్యక్షులు టి. లలితా,పాల్వాయి శ్రీనిధి,రాష్ట్ర కన్వీనర్ చిట్కారి అంబికలతో ప్రత్యేకంగా మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి ఉత్సవాల పోస్టర్‌ను లాంఛనంగా ఆవిష్కరించారు.

# కాంగ్రెస్ పార్టీ జన జాతర సభ జైత్ర యాత్రకు నాంది : సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : రానున్న లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరవున పోటీ చేస్తన్న అభ్యర్థుల విజయమే లక్ష్యంగా తుక్కుగూడ జన జాతర భారీ బహిరంగ సభను విజయవంతం చేయుటకు కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ కైతలవూర్ నుంచి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సుమారు 100 బస్సులకు కూకట్ పల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్ కోటంరెడ్డి వినయ్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, కార్యకర్తలు వెయ్యి మందికి పైగా భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఈ సభలో భారత కాంగ్రెస్ రూపొందించిన ఎన్నికల పాంచ్ న్యాయ్ గ్యారంటీలకు సంబంధించి మేనిఫెస్టో తెలుగు ప్రతిని విడుదల చేయడంతో పాటు కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే చేపట్టబోయే అభివృద్ధి పనుల కార్యాచరణను ప్రకటించారన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలకు ఇచ్చే భరోసా ను ఈ వేదిక నుంచే కాంగ్రెస్ అధినాయకత్వం విడుదల చేయడం హర్షణీయమని అన్నారు. పార్లమెంటు ఎన్నికలకు ముందు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ సభకు లక్షలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేశారన్నారు. ఎన్నికల మేనిఫెస్టో విడుదల సందర్భంగా నిర్వహిస్తున్న బహిరంగ సభకు దేశం ఆశ్చర్యపోయేలా గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సమావేశాలు నిర్వహించుకొని కాంగ్రెస్ శ్రేణులు అంతా కదం తొక్కుతూ పెద్ద ఎత్తున తరలి వచ్చి బహిరంగ సభను విజయవంతం చేశారన్నారు. మన దేశ భవిష్యత్తుకు ఈ ప్రాంత అభివృద్ధికి కీలకమైన లోక్ సభ ఎన్నికలకు తెలంగాణ గడ్డమీద నుంచి జాతీయ కాంగ్రెస్ పార్టీ జంగ్ సైరన్ మోగించనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కూకట్ పల్లి నియోజకవర్గ బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ మరియు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హస్తినాపురం నాగార్జునలో ఘనంగా కాన్వకేషన్ డే

, ఎల్బీనగర్– ఏప్రియల్ 6: సాగర్ రోడ్డు హస్తినావురం సెంట్రల్ కాలనీలోని నాగార్జున మోడల్ స్కూల్ లో శనివారం మాంటిస్సోరి విద్యార్థులకు కాన్వకేషన్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు నల్లగౌనులతో విశేషంగా ఆకట్టుకున్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగార్జున విద్యా సంస్థల చైర్మన్ గుమ్మకొండ విఠల్ రెడ్డి మాట్లాడుతూ చిన్నారులకు పాఠశాల పట్ల మక్కువ పెరగడానికి తమ పాఠశాలలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విశాలమైన ఇండోర్ మరియు ఔట్ డోర్ ప్లే గ్రౌండ్ల తో పాటు స్విమ్మింగ్ వూల్ ఏర్పాటు చేసి చిన్నారుల మానసిక వికాసంతో పాటు శారీరక వికాసానికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. చిన్నారుల గ్రహణ శక్తిని పెంపొందించడానికి ఆడియో విజువల్ తరగతి గదులు ఏర్పాటు చేసినట్లు విఠల్ రెడ్డి తెలిపారు.కార్యక్రమంలో నాగార్జున విద్యా సంస్థల వైస్ చైర్ పర్సన్ గుమ్మకొండ రజనీ విఠల్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ రావు, ఇన్చార్జులు



సవిత, వుష్పలత, అరుణ, దివ్య, ప్రియాంక, ఉప్రశీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు, అధిక సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చంపాపేట్‌లో ఘనంగా బిజెపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలో చంపాపేట్ చౌరస్తా, చంపాపేట్ గాంధీ విగ్రహం, కర్మన్ ఘాట్ విలేజ్, లో ఏర్పాటు చేసిన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో –బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని, రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలంతా భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారు అని అన్నారు. అన్ని పార్లమెంటు నియోజకవర్గ ప్రజలు బిజెపి అభ్యర్థికి ఓటు వేసి ఎంపీగా గెలిపిస్తానే దేశంలో మళ్లీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పగ్గాలు పట్టడం ఖాయమన్నారు.మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న చంపపేట్ డివిజన అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి ,బిజెపి సీనియర్ నాయకులు సద్ది సందీప్ రెడ్డి, లింగాల దశరథ గౌడ్, పాశం శ్రీశైలం, యోగిరాజ్, రాజేష్, ప్రదీప్, శ్రీనివాస్ నాయుడు, సిల్వర్ అనిల్, సుశీల్, శ్రావణ్, రాంవురం శ్రీనివాస్, భానుక రమేష్, ముత్యాల వీరారెడ్డి, శ్రీకాంత్, కృపాకర్ రెడ్డి, నారాయణరెడ్డి, అంజి, కళ్యాణ్, శ్రీధర్ గౌడ్, వేణు గౌడ్, బసంత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# సందెల సంధ్యకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీలో జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ డాక్టరేట్ డిగ్రీ ప్రదానం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : జేఎన్టీయూ యూనివర్సిటీలో బయోటెక్నాలజీ డిపార్ట్మెంట్లో సందెల సంధ్య ప్రొఫెసర్ అర్చన గిరి పర్యవేక్షణలో బయోటెక్నాలజికల్ ఇంటర్వెన్షన్స్ ఫర్ ఎనాహాన్సడ్ ప్రొడక్షన్ ఆఫ్ కర్క్యుమనైడ్స్ ఫ్రమ్ హైరీ రూట్ కల్చర్స్ ఆఫ్ కర్కుమా లోంగా లిన్ అనే అంశంపై చేసిన పరిశోధన గ్రంథానికి యూనివర్సిటీ డాక్టరేట్ ను ప్రదానం చేసిం ది. బయోటె క్నాలజీ యొక్క సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా పసువును దివ్య ఔషధంగా ఉపయోగించే కర్కువనాయిడ్స ఉత్పత్తి మెరుగ్గా పొందడానికి తన పరిశోధన గ్రంథం ఉపయోగపడు తుందని తెలిపారు. తన ప్రాధమిక విద్యాభ్యాసం ప్రభుత్వ పాఠశాలలో పూర్తి చేసి, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గురుకుల ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులై పదవ తరగతి వరకు సూర్యాపేట గురుకుల పాఠశాల, ఇంటర్మీడియట్ నల్గొండ లోని గురుకుల కళాశాలలో, ఉస్మాని యా యూనివర్సిటీ అనుబంధ కళాశాల స్టాన్ ఫోర్డ్ ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ మరియు పోస్ట్ గ్రాడ్యుయేషన్ కాకతీయ కళాశాలలో పూర్తి చేసింది. యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ యొక్క పరిశోధన గ్రాంట్స్ కు దరఖాస్తు చేయగా తన ప్రతిభను గుర్తించి అకాడమిక్ మెరిట్ ఆధారంగా రాజీవ్ గాంధీ నేషనల్ ఫెలోషిప్కు ఎంపికై జేయన్టీయుహెచ్ యూనివర్సిటీలో పరిశోధన ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులై జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ మరియు సీనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ లను పూర్తిచేసి పలు జాతీయ అంతర్జాతీయ పబ్లికేషన్స్ కాన్ఫరెన్స్ లలో తమ పరిశోధన పత్రాలు సమర్పించారు. చిన్నప్పటి పట్టుదల, క్రమశిక్షణ, చదువుపై మక్కువతో అనుక్షణం కష్టపడి చదువుకుని తన కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో వెనకడుగు వేయకుండా డాక్టరేట్ పొందారు. ప్రస్తుతం జేయన్టీయుహెచ్ యూనివర్సిటీలో అతిథి అధ్యాపకులుగా విధులను నిర్వహిస్తున్నారు. డాక్టోరల్ డిగ్రీ పొందిన సందర్భంగా తమ కుటుంబ సభ్యులు, యూనివర్సిటీ ఆచార్యులు , అధికారులు, సహచర అధ్యాపకులు, విద్యార్థి నాయకులు, పరిశోధన విద్యార్థులు, మిత్రులు, పలువురు ఉద్యోగులు, విద్యార్థినివిద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

# బీజేపీ కార్యకర్తలతో టిఫెన్ బైటక్ ఆత్మీయ సమావేశం

## భారతీయ జనతా పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జుబ్లీహిల్స్ లో పలు ప్రాంతాల్లో ఆత్మీయ సమావేశాలు



జుబ్లీహిల్స్: మేజర్ న్యూస్: బీజేపీ కార్యకర్తలతో టిఫెన్ బైటక్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం జుబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలో శ్రీనగర్ కాలనీ డివిజన్ బూత్ నెంబర్ 256,257 పరిధిలో మహిళా సమాజం పోలింగ్ స్టేషన్ సమన్వయకర్తలు జాతీయ మహిళ మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబెర్ డా.పద్మ వీరపనేని, సీనియర్ నాయకులు బంగారు ప్రశాంత్ అధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరన నిర్వహించారు. రాష్ట పార్టీ పిలువు మేరకు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి (టిఫిన్ బైటేక్) ఆత్మీయ సమావేశం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర బీజేపీ జనరల్ సెక్రటరీ బంగారు శృతి విశిష్ట అతిధిగా హాజరయ్యారు.

# చలో తుక్కుగూడ

## వాహనాలకు జెండా ఊపి ప్రారంభించిన మధుయాష్కి గౌడ్



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :తుక్కుగూడలోని రాజీవ్ గాంధీ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న జన జాతర బహిరంగ సభకు టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, ఎల్బీనగర్ కాంగ్రెస్ ఇంచార్జి మధు యాష్కిగౌడ్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గం నుంచి భారీగా జనాల తరలింపు జరిగినది. మన్సూరాబాద్, నందనవనం, మంద మల్లమ్మ చౌరస్తా తదితర ప్రాంతాల నుంచి తరలుతున్న వాహనాలకు మధుయాష్కి గౌడ్ జెండా ఊపి ప్రారంభించారు. దేశంలోని అన్ని వర్గాలకు న్యాయం చేయాలన్న లక్ష్యంతో పంచ న్యాయం పేరుతో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో విడుదల చేస్తుందన్నారు. మహిళలు, యువత, కార్మికులు, రైతులకు న్యాయం చేయా లన్నదే కాంగ్రెస్ పార్టీ ప్రధాన అంశాలన్నారు.

# గద్దె విజయ్‌నేత సేవా కార్యక్రమాలు హర్షణీయం

## చలివేంద్రం ప్రారంభోత్సవంలో దుబాయ్ రాజన్న



వనస్థలిపురం,మేజర్న్యూస్: సమాజ హితం కోరుతు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు సామాజిక కార్యకర్తగా పేరు తెచ్చుచున్న గద్దె విజయ్‌నేత సేవా కార్యక్రమాలు హర్షణీయమని, విజయ్‌నేతను స్పూర్తిగా తీసుకొని నేటి యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాల్సిన అవసరం ఎంతైనా ఉందని బ్యాంక్ కాలనీ నాయకులు దుబాయ్ రాజన్న అన్నారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని బ్యాంక్ కాలనీ సాయిబాబా టెంపుల్ ఆవరణలో గద్దె విజయ్‌నేత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని దుబాయ్ రాజు ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. మొదటి రోజు మజ్జిగతో చలి వేంద్రాన్ని ప్రారంభించిన దుబాయ్ రాజు మాట్లాడుతూ పేదలకు వస్త్రాల పంపిణీ చేయడంతో పాటు, ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్న విజయ్ నేత అభినందనీయులన్నారు. కార్యక్రమంలో కాలనీ పెద్దలు జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్ భావన శ్రీనివాస్, కాలనీ వైస్ ప్రసిడెంట్ జి. శేఖర్, జనరల్ సెక్రటరీ ఎస్. రవికుమార్, ఉపేందర్, ఉదయ్, మారుతమ్మ, సంతోష్, కార్పెంటర్ శ్రీను, మల్లేష్, హనుమంతరావు, శ్రీకాంత్‌రెడ్డి, మనోహర్, సూర్యకుమారి, శేఖర్, ఉపేందర్, విల్సన్, ఉదయ్, రామకోటి, రవీందర్ గుప్తా, దుర్గేష్, రవి, బిక్షమయ్య, రిషి, శ్రీకాంత్, శ్రీ రాములుగౌడ్, జిమ్ రాజు, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గంధం పృథ్వి ఆధ్వర్యంలో ఘనంగా సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ ; మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆశ్రయ అనాధ శరణాలయంలో నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంధం పృథ్వి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వృద్ధులకు చిన్న పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశం, రమేష్, ఆంజనేయులు చౌదరి , సందీప్, రమాకాంత్, పూర్ణ , కరుణాకర్ తదితరు పాల్గొన్నారు.

## పెళ్లి ప్రతి ఒక్కరి జీవితంలో ముఖ్యమైన ఘట్టం సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు



నల్లకుంట, మేజర్ న్యూస్: పెళ్లి ప్రతి ఒక్కరి జీవితంలో ముఖ్యమైన ఘట్టం, రెండు జీవితాలను పవిత్ర బంధంతో ముడి వేయడానికి జరిగే ఈ క్రతువు అపురూపం, దీన్ని ఓ సంప్రదాయంగా, సంస్కారంగా చెప్పింది వేదం అని సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు పటేల్ వివరించారు.పోగుల మల్లేష్ ,సూర్య కళ ల మనుమరాలు,మంద రాజు,సరిత ల పుత్రిక లిఖిత (సౌమ్య) వివాహం హరికృష్ణ తో హైదరాబాద్ లో వైభవంగా జరిగింది.ఈ పెళ్లి కి సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు పటేల్ కుటుంబ సమేతంగా హజరాయి నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు.ఈ సందర్భంగా కట్టెల నర్సింగ్ రావు మాట్లాడుతూ దంపతులయ్యే జంటతో చేయించే ప్రతి కార్యానికి ఓ అర్ధముందాని తెలిపారు.ఈ సమయంలో చెప్పే ప్రతి మంత్రానికి పరమార్థముందాని కట్టెల నర్సింగ్ రావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు నగర ప్రముఖులు, పెద్ద సంఖ్యలో బంధు మిత్రులు పాల్గొన్నారు.

## కళ్యాణ్ జ్యువెలర్స్ ఉగాది ఆభరణాలను ఆవిష్కరించిన మీనాక్షి చౌదరి



హైదరాబాద్ మేజర్ న్యూస్ : హైదరాబాద్ పంజాగుట్ట లోని కళ్యాణ్ జ్యువెలర్స్ షోరూమ్ లో జరిగిన ఉగాది వేడుకలలో నటి మరియు మాజీ మిస్ ఇండియా రన్నరప్ మీనాకి చౌదరి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా క్యూరేటెడ్ ఉగాది ఆభరణాలను ఆవిష్కరించారు. పండుగ సీజన్ పూర్తి స్వింగ్లో ఉండటంతో, మీనాకి చౌదరి నిస్సందేహంగా ఈవెంట్ కు అదనపు గ్లామర్ను జోడించారు. తన అభిమానులు మరియు కళ్యాణ్ జ్యువెలర్స్ యొక్క పోషకులు అయిన వినియోగదారులతో ఒక ప్రత్యేకమైన మీట్ గ్రేట్ సెషన్లో. ఆమె దత్తత తీసుకున్న హైదరాబాద్ లో ఉగాది వేడుకల గురించి తన భావాలను పంచుకున్నారు. సాంప్రదాయ భారతీయ ఆభరణాల పట్ల మీనాక్షికి ఉన్న అభిమానం మరియు తేలికపాటి వజ్ర నగలపై ఆమె మక్కువ ఈ పరస్పర చర్చలో ప్రముఖంగా ఉన్నాయి. అలాగే టాలీవుడ్లో లో పనిచేసిన తన అనుభవాల గురించి కూడా ఈ సందర్భంగా ఆమె చెప్పింది. కొత్త ఉగాది ఆభరణాలను అన్వేషించాలని చూస్తున్న వినియోగదారులు కళ్యాణ్ జ్యువెలర్స్ నుండి అద్భుతమైన ఆఫర్లను పొందవచ్చు. ఈ సీజన్లో బ్రాండ్ అన్ని ఉత్పత్తులపై మేకింగ్ ఛార్జీలపై 25% తగ్గింపును ప్రకటించింది.

## ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయం : కొలను శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఎండాకాలం బాటసారుల కోసం మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయం అని కొలను శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ కాంగ్రెస్ నాయకులు అల్లాడి మహేష్ గుప్తా, మిత్రబృందం ఆధ్వర్యంలో వేసవికాలంలో మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని ప్రగతి నగర్ త్రీ మంకీ జంక్షన్ వద్ద మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అల్లాడి మహేష్ గుప్తా వారి మిత్ర బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో పనుల మీద బయటకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా రద్దీ ఎక్కువ ఉన్న ప్రాంతాలలో చలివేంద్రాలు, మజ్జిగ పంపిణీ కేంద్రాలు మరిన్ని ఏర్పాటు చేయాలనీ యువతకు సూచించారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు వల్ల ఎండ వేడిమి లో వడదెబ్బ తగలకుండా ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని, తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వచ్చేవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నీరుమళ్ళ వెంకటేష్, రాజేందర్, నిజాం వంశీ, వంశీ కిషోర్, నాగేష్, మురళి, శ్రవణ్, పాంపర్టీ రాకేష్, రాకేష్, లక్ష్మణ్, పవన్, భరత్, ప్రశాంత్, రాంబాబు, మోరంపూడి శ్రీనివాస్, మేడ శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, చింతల శ్రీనివాస్, మా రెడ్డి ప్రశాంత్, శ్రీరామ్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్లో పర్యటించిన సీనియర్ నాయకులు రామన్ గౌడ్.




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ సూచన మేరకు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రామన్ గౌడ్ హిమాయత్ నగర్ డివిజన్లో శనివారం పర్యటించారు. ఆదర్శ బస్తి, జనార్ధన్ వాడ, దత్త నగర్, రాజ్ మహల్ , వెంకటస్వామి నగర్, మెల్కోటి పార్క్, స్ట్రీట్ నెంబర్ 14 లలో డీసిల్టింగ్ పనులను చేయించారు. వర్షాలు పడినప్పుడు సిల్టింగ్ డ్రైనేజీలోకి వెళ్లి రోడ్లపైకి మురుగునీరు పొంగి అవకాశం ఉన్నందున జిహెచ్ఎంసి సిబ్బందితో సిల్టింగును ఎత్తివేయించారు. జిహెచ్ఎంసి ట్రాక్టర్లు డివిజన్ అంతట సీటు ఏరివేతకు తిప్పారు. అనంతరం జైస్వాల్ లైన్, మేల్కోటి పార్క్ లైన్ ,స్ట్రీట్ నెంబర్ 5 హరిజన కాలనీలో ఉన్న మ్యాన్ హోల్ క్యాప్ లను మార్పించారు. క్యాపులు విరిగి ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున కొత్తవి ఏర్పాటు చేయించారు. జిహెచ్ఎంసి అధికారులతో మాట్లాడి డివిజన్ మొత్తం సిల్టింగ్ ఏరివేత కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. నిరంతరం డివిజన్లో పర్యటిస్తూ ప్రజలకు అసౌకర్యంగా ఉన్న పనులను పరిష్కరిస్తూ .. కార్పొరేటర్ దంపతులు ప్రజా సేవకే తామన్నామని నిరూపించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్, అభిషేక్ రెడ్డి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు

## సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మదినం సందర్భంగా వృద్ధులకు పండ్లు పంపిణీ చేసిన- గంధం పృథ్వీరాజ్



మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మదినని పురస్కరించుకొని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంధం పృథ్వి ఆధ్వర్యంలో అనాధ శరణాలయంలో వృద్ధులకు, చిన్న పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు...ఈ కార్యక్రమంలో వెంకటేశం , రమేష్, ఆంజనేయులు చౌదరి, సందీప్, రమాకాంత్, పూర్ణ, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు...

## సర్వ మానవాళికి ఆదర్శప్రాయుడు తారకరాముడు : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : ఉన్నత విలువలతో ఉత్తమ జీవనానికి సరైన మార్గాన్ని నిర్దేశించినందునే రామాయణం ఏనాటికైనా నిత్య నూతనం, స్ఫూర్తిదాయకమని, యుగాలు గడిచినా, తరాలు మారినా సర్వ మానవాళికి ఆదర్శప్రాయుడు తారకరాముడని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. శనివారం అయోధ్యలోని శ్రీరాముల వారిని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, సివిల్ సప్లై కార్పొరేషన్ మాజీ చైర్మన్ మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి రెడ్డి, బాలకృష్ణా రెడ్డితో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక వత్తిళ్లకు, ప్రభావాలకు లోనవుతున్న నేటి యువత తమ జీవితాన్ని సార్థకం చేసుకోవాలంటే శ్రీరాముడి ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.

జీవితంలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని గమ్యం చేరాలంటే దృఢ చిత్తం, ఏకాగ్రత, సహనం వంటివి అవసరమని, ఈ సుగుణాలన్నీ ఉన్నందునే శ్రీరాముడు ఆదర్శప్రాయుడిగా జనం గుండెల్లో ఈనాటికీ నిలిచాడని అన్నారు.

## వినియోగదారులకు మంచి సేవలు అందిస్తూ వారి మన్ననలు పొందాలి : ఎమ్మెల్యే వివేకానంద



నిజాంపేట్ మేజర్ న్యూస్ : శుచి, శుభ్రత, నాణ్యత పాటిస్తూ వినియోగదారులకు మంచి సేవలు అందిస్తూ వారి మన్ననలు పొందాలని, వినియోగదారుల అభిరుచికి తగ్గట్టు నడుచుకోవాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద తెలిపారు. శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి పాత గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన అక్షయపాత్ర టిఫిన్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద, మల్కాజ్గిరి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ హాజరై అల్పాహారశాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, పలువురు కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## తుక్కుగూడ సెంటిమెంట్.. పార్లమెంట్ ఎన్నికల సమరశంఖారావం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్కు కలిసొచ్చింన సెంటిమెంట్ తో తుక్కుగూడ వేదికగా పార్లమెంట్ ఎన్నికల సమరశంఖాన్ని పూరించేందుకు సిద్ధమైంది. అసెంబ్లీ ఎన్నికల్లో తుక్కుగూడ సభ కలిసి రావడంతో.. అదే వేదిక నుంచి ప్రచారాన్ని షూరూ చేయనుంది. దేశ ప్రజలను ఆకట్టుకునేలా జనజాతర పేరుతో ఈ సభను నిర్వహిస్తోంది. తుక్కుగూడ సభా వేదిక నుంచి కాంగ్రెస్ జాతీయ మేనిఫెస్టోను తెలుగులో విడుదల చేయనుంది. అలాగే కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో అమలు చేసే స్కీమ్లను ప్రత్యేకంగా విడుదల చేయనుంది. పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థుల విజయమే లక్ష్యంగా తుక్కుగూడ జన జాతర భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నుండి నాయకులు, కార్యకర్తలు తమ వంతుగా బలాన్ని చేకూర్చడానికి భారీగా బయలుదేరారు. కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ కొలన్ హనుమంత్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి అధ్వర్యంలో శనివారం భారీగా కారు ర్యాలీతో సభకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో కొలన్ హనుమంత్ రెడ్డి, కొలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ లోని వివిధ డివిజన్లోని నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొండా విశ్వేశ్వర్ రెడ్డికి ఓటు వేసి నరేంద్ర మోడీ పాలనను కొనసాగించాలి -కొండా సంగీత రెడ్డి



హైదరాబాద్, ఏప్రిల్ 6, 2024: నరేంద్ర మోడీ పాలనను మరోసారి కొనసాగించేందుకు దేశ ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని అన్నారు కొండా సంగీత రెడ్డి. చేవెళ్ల బిజెపి అభ్యర్థి, తన భర్త కొండా విశ్వేశ్వర్ రెడ్డిగెలువుని కాంక్షిస్తూ ఆమె శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఐటీ ఉద్యోగుల ఆధ్వర్యంలో హాఫీజ్ పేట్ లోని సాయి రాం టవర్స్ గేటెడ్ కమ్యూనిటీలో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంగీత రెడ్డి మాట్లాడుతూ దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీకి మాత్రమే దక్కుతుందన్నారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి అందరికీ సుపరిచితులని అందరి సమస్యలు తెలిసినవారని ఆయన గెలిపించడం ద్వారా అయ్యా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని సంగీత రెడ్డి తెలిపారు. ఎలక్షన్ డే ని హాలిడే గా కాకుండా దేశ భవిష్యత్తును మార్చే అద్భుతమైన సందర్భంగా గుర్తించాలని ఆమె పిలువునిచ్చారు మే 13వ తేదీన పట్టణ ప్రజలంతా తరలి వచ్చి బిజెపి పార్టీకి ఓటు వేయాలని సంగీత రెడ్డి కోరారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎలక్షన్ క్యాంపెన్లో పాంప్లెంట్లని వినియోగించడం లేదని ఆమె తెలిపారు. క్యూఆర్ కోడ్ను స్కాన్ చేయడం ద్వారా బిజెపి మేనిఫెస్టో, విధి విధానాలు, అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకోవచ్చని సంగీత రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐటి ఫోరం నాయకులు సుధాకర్, ప్రసాద్ తోపాటు పెద్ద సంఖ్యలో ఐటి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు, శేరిలింగంపల్లి నియోజకవర్గానికి సంబంధించిన బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 10 వ తేదీన సాహెబ్‌నగర్‌లో మెగా రక్త దాన శిబిరం



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃతలసేమియా బాధితుల కోసం మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్‌నగర్ కళ్యాణ మండపంలో మెగా రక్త దాన శిబిరం నిర్వహిస్తున్నట్లు సొసైటీ అధ్యక్షులు, సామాజిక కార్యకర్త చేపూరి శంకరయ్య తెలిపారు. ఈనెల 10వ తేదీన బుధవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించనున్న ఈ రక్త దాన శిబిరం కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమానికి అతిథులుగా ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనస భ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, హై కోర్టు విశ్రాంత న్యాయ మూర్తి జస్టిస్ బి. చంద్రకుమార్, శాసనమండలి సభ్యులు గోరటి వెంకన్న, టి. పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధు యాష్కిగౌడ్, స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రంగారెడ్డి జిల్లా చైర్మన్ ఎస్. నరసింహారెడ్డి, జాతీయ మాల మహనాడు అధ్యక్షులు జి. చెన్నయ్య, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్‌గౌడ్, మాజీ కార్పోరేటర్ కందికంటి ప్రేమ్‌నాద్‌గౌడ్, ఆకృతి చైర్మన్ ఆకృతి సుధాకర్, ప్రొఫెసర్ కోయి సత్యనారాయణలతో పాటు ఇతర ప్రముఖులు, పెద్దలు హాజరవుతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యువకులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయడంద్వారా ఆపదలో ఉన్న మరో ప్రాణాన్ని కాపాడే ప్రాణదాతలు కావాలని ఈ సందర్భంగా శంకరయ్య విజ్ఞప్తి చేశారు.

## వనస్థలిపురంలో బిజెపి ఆవిర్భావ వేడుకలు

**కాలనీ వాసులతో టిఫిన్ బైఠక్ కార్యక్రమం**

**పార్టీ జెండా ఆవిష్కరించిన కార్పోరేటర్ రాగుల, సామ రంగారెడ్డి**



వనస్థలిపురం,మేజర్న్యూస్ః వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఎఫ్‌సిఐ కాలనీలో కాలనీ వాసులతో కలిసి టిఫిన్ బైఠక్ కార్యక్రమం జరిగింది. అనంతరం బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డితో కలిసి కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షులు నూతి శ్రీనివాస్, చిన్నయాదవ్, భార్గవ్ తేజ, ఆర్మీ వెంకన్న, రాజేష్, మధు తదితరులు పాల్గొన్నారు.



కాప్రా, మేజర్ న్యూస్, మీర్పేట్ హెచ్ బి కాలనీ పరిధిలో నోమ బస్ స్టాప్ వద్ద చలివేంద్రం ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి మాజీ కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షులు గుండారవు శ్రీనివాస్ రెడ్డి. లు పాల్గొని ప్రారంభించారు. అనంతరం మజ్జిగ పంపిణీ చేశారు. ముస్కె సరస్వతి యాదవ్ జ్ఞాపకార్థంకంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో దాత రాజమౌళి యాదవ్ సమక్షంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ కార్పొరేటర్ గోల్లురి అంజయ్య, ఎనుముల మహేష్, వాసు గౌడ్, యాదవ సంఘం అధ్యక్షులు అల్లాడి కృష్ణ యాదవ్, పల్లె కుమార్ యాదవ్, గడ్డం కృష్ణ యాదవ్, మల్లేష్ యాదవ్, సూరం రాజేష్ మరియు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## తుక్కుగూడ జన జాతరకు భారీగా తరలిన ఎల్బీనగర్ కాంగ్రెస్

**జెండా ఊపి బస్సులను ప్రారంభించిన మధు యాష్కి**



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃతుక్కుగూడలో నిర్వహించిన జన జాతర సభకు ఎల్బీనగర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సభకు తరలి వెళ్లే బస్సులను టి పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్ జెండా ఊపి ప్రారంభించారు. దేశంలోని అన్ని వర్గాలకు న్యాయంచేయాలన్న లక్ష్యంతో పంచ న్యాయం పేరుతో కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టో విడుదల చేస్తుందని ఈ సందర్భంగా యాష్కి తెలిపారు. మహిళలు, యువత, రైతులు, కార్మికులకు న్యాయం చేయాలన్నదే కాంగ్రెస్ మెనిఫెస్టోలోని ప్రధాన అంశాలని ఆయన వివరించారు.



కాప్రా, మేజర్ న్యూస్.. చర్లపల్లి పారిశ్రామికవేత్తల సంఘం నిర్వహించిన సమావేశం లో బిజెపి మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ శాసనసభ్యులు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ వారితోపాటు రైల్వే బోర్డు సభ్యులు . లక్ష్మణ్ గౌడ్, డి నాదం, కొమ్ము నర్సింగరావు, చల్లా ప్రభాకర్, నాగమణి ★,పోతగాని గోపాల్ గౌడ్, రాంపద్రీప్ తాళ్ల ఆనంద్ గౌడ్, రేగొండ వెంకటేశ్వర్లు, ఇతర నాయకులు ఉన్నారు.

## టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ యూనియన్ కార్యాలయ అటెండర్‌కు ఆర్థిక సహాయం అందజేసిన ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః నాంపల్లి గృహకల్పలోని టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా యూనియన్ కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న మహ్మద్ లతీఫ్ ఆడ పిల్ల ఉన్నత చదువులకు కావల్సిన ఆర్థిక సహాయాన్ని శనివారం జిల్లా అధ్యక్షులు ఎస్. ముజీబ్‌హుస్సేనీ వెంటనే స్పందించి, అటెండర్‌కు చెక్కు రూపంలో ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం ఎస్.ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ సమాజంలో మధ్య తరగతి కుటుంబాలు ఆర్థిక పరిస్థితులు బాగోలేకపోవడంవల్ల ఆడ పిల్లలు ఉన్నత చదువుకోలేకపోతున్నారని ఆయన ఆవేదనను వ్యక్తం చేశారు. తన తల్లిదండ్రుల పేరుమీద తనకు తోచినంత మేరకు అటెండర్ మహ్మద్ షఫీ కూతురు ఉన్నత చ దువుకు కావల్సిన ఆర్థిక సహాయాన్ని అందించినందుకు తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ ఇలాంటి కార్యక్రమాలను చేపట్టేందుకు మానవతావాదులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

## శ్రీసీతారాముల కళ్యాణ ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన సూర్యవంశీ అరె కటిక సంఘం ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః జియాగూడ మల్లన్న గుడి సమీపంలోగల ఏ.కె. భవన్‌లో ప్రతి ఏటా శ్రీరామ నవమి పండుగ రోజున జియాగూడ అరె కటిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే "శ్రీసీతారాముల కళ్యాణ ఉత్సవం"కు సంబంధించిన పోస్టర్‌ను శనివారం రాత్రి ఏ.కె. భవన్‌లో లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏ.కె. ట్రస్ట్ చైర్మన్ కె. దివాకర్‌లాల్, ప్రధాన కార్యదర్శి ఎం. గురుదాస్,కె. సుభాష్, జి. జ్ఞానేశ్వర్,కె.ఎన్.యాదగిరిరావు,గడ్డం రాజేష్, వి. హరిలాల్,ఎం. రాఘవేందర్,జి.నరేష్‌లు పాల్గొని పోస్టర్‌ను ఆవిష్కరించారు.

## గన్‌ఫౌండ్రి డివిజన్‌లో పర్యటించిన బి.జె.పి.హైదరాబాద్ లోక్‌సభ అభ్యర్థి కె. మాధవి లత



అబిడ్స్ జోన్,మేజర్న్యూస్ః బి.జె.పి.హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గం అభ్యర్థి కె. మాధవిలత శనివారం గన్‌ఫౌండ్రి డివిజన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె గోషామహల్ నియోజకవర్గం సీనియర్ నేతలతో,స్థానిక నేతలతోకల్సి పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె బి.జె.పి. పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు.

# కోట్ల విలువ చేసే పార్క్ స్థలాన్ని కాపాడండి : బిజెపి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ కార్పొరేషన్ బాచుపల్లి మొదటి డివిజన్లో రెయిన్బో కాలనీ పార్కు లక్షలాది రూపాయల ఖర్చుతో ఆట వస్తువులు ఏర్పాటు చేసిన పార్క్ ను ఆక్రమించుకొని ఆట వస్తువులను తొలగించిన ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకుని, పార్కును తక్షణమే స్వాధీనం చేసుకొని అభివృద్ధి చేయాలని బిజెపి నిజాంపేట్ కార్పొరేషన్ మేనేజర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ 2019లో నిజాంపేట్ కార్పొరేషన్ ఏర్పడిన తరువాత అప్పటి మున్సిపల్ కమిషనర్ గోపి ఐఏఎస్ అధికారి లేఔట్లో పార్కు స్థలాన్ని కాపాడి అభివృద్ధి చేసి, దాదావు లక్షలాది పైచిలుకు వ్యయంతో ఫెన్సింగ్ వేయించి, పిల్లలు ఆడుకోవడానికి ఆట వస్తువులు ఏర్పాటు చేసి పార్క్ బోర్డు నాటించడం జరిగింది. ఇదే పార్కు స్థలం విషయమై కాలనీ ప్రజలు అడిగిన ఆర్టిఏ సమాచారం మేరకు పార్కు స్థలం గుర్తిస్తూ, సమాచారం ఇవ్వడం జరిగింది. కానీ కార్పొరేషన్ నిధులు కేటాయించి పార్కు స్థలంలో అభివృద్ధి పనులు చేయగానే పార్క్ స్థలం మాదే అని కొందరు ప్రైవేటు వ్యక్తులు హైకోర్టుకు వెళ్లారని, కాలనీ ప్రజలు కూడా పార్క్ స్థలాన్ని కాపాడుకోవడానికి హైకోర్టుకు వెళ్లడం జరిగిందన్నారు. ఈ పార్కు స్థలం విషయమై విచారణ జరుగుతుంది. కానీ గత రెండు నెలల కిందట పార్కు స్థలం మాదే అని కొందరు ప్రైవేటు వ్యక్తులు పార్కులో ఆట వస్తువులను, పార్క్ బోర్డ్ని, ఫెన్సింగ్ ని తొలగించి, బయట ఎక్కడో పడవేయడమే కాకుండా పార్క్ లెవెలింగ్ చేసుకొని తమ స్వాధీనంలో ఉంచుకున్నారని అన్నారు. ఈ విధంగా దాదావు 15 కోట్ల విలువ కలిగిన పార్కు స్థలాన్ని ఎలాంటి కోర్టు ఉత్తర్వులు పొందకుండా ప్రైవేటు వ్యక్తులు ఎలాంటి అనుకూలమైన తీర్పు రాకుండా, ప్రజా ఆస్తులను ధ్వంసం చేసి పార్కు స్థలాన్ని కబ్జా చేసుకున్న వారిపై ఫిర్యాదు చేసిన, ఇప్పటివరకు ఎస్ఐఆర్ నమోదు కాకపోవడం, అంతేకాకుండా పార్కులో లక్షలాది రూపాయలతో ఏర్పాటు చేసిన పిల్లల క్రీడా సామాగ్రి దొంగిలించడం, బోర్డుని ధ్వంసం చేసి, అక్రమంగా 2800 గజాల పార్క్ స్థలాన్ని స్వాధీనం చేసుకున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పార్క్ స్థలాన్ని స్వాధీనం చేసుకొని, అభివృద్ధి చేసి ప్రజావసరాల వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి గొల్ల కృష్ణ, బిక్షపతి యాదవ్, కార్యదర్శి అరుణ్ రావు, 33 వ డివిజన్ అధ్యక్షులు ఎల్ల స్వామి, శ్రీ హోమ్స్ శివరాం తదితరులు పాల్గొన్నారు.

# గన్‌ఫౌండ్రిలోని ఆల్ సెయింట్స్ హైస్కూల్‌లో పోస్టల్ బ్యాలెట్ కేంద్రాల ఏర్పాటు

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్నికల డ్యూటీలో ఉన్న ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకుగాను గన్‌ఫౌండ్రిలోని ఆల్ సెయింట్స్ హైస్కూల్‌లో ప్రత్యేకంగా పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శనివారం నగరంలోని గన్‌ఫౌండ్రిలోని ఆల్ సెయింట్స్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టరు ప్రత్యేకంగా అధికారులతో పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టరు మాట్లాడుతూ హైదరాబాద్ పార్లమెంటరీ అసెంబ్లీ సెగ్మెంట్లు,కంటోన్మెంట్ అసెంబ్లీ సెగ్మెంట్,రాష్ట్రంలోని ఇతర పార్లమెంటరీ నియోజకవర్గాలకు చెందిన రాబోయే పార్లమెంట్ ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గంలోగల 7 అసెంబ్లీ నియోజకవర్గం,కంటోన్మెంట్ 1 రాష్ట్రంలోని ఇతర పార్లమెంటరీ నియోజకవర్గాలకు చెందిన 16 పార్లమెంటరీ నియోజకవర్గాల్లో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందికోసం మొత్తం 24 కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. మే,3వ తేదినుంచి 8వ తేది వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఉంటుందని, పోస్టల్ బ్యాలెట్ కేంద్రాల్లో ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఈ. వెంకటాచారి,ఆర్డీవో కె. మహిపాల్,యు.ఎల్.సి. డిప్యూటీ కలెక్టరు ఎం. సూర్యప్రకాష్, డి.ఎస్.ఓ. రమేష్, నాంపల్లి మండల తహసిల్దార్ ఎం.ప్రేమ్‌కుమార్,ఎన్నికల సెల్ తరపున జహురుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# సమష్టి కృషితో విజయం సాధిద్దాం : తుమ్మల

## మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుని కలిసిన కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా సమన్వయంతో సమష్టి కృషిచేసి, మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి, మల్కాజిగిరి గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేద్దామని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావ్ అన్నారు. శనివారం మినిస్టర్ క్వార్టర్స్ లోని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావ్ ని ఆయన నివాసంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. కూన శ్రీశైలం గౌడ్ తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరడం పట్ల మంత్రి తుమ్మల నాగేశ్వర్ హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీశైలం గౌడ్ కు పలు సూచనలు సలహాలు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీ గెలిపించి, పార్టీ విజయంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి పాల్గొన్నారు.

# దేశం మొత్తం మోడీ వేవ్ : కొండా

## యువకులంతా బిజెపి వైపే - కొండా



హైదరాబాద్,మేజర్ న్యూస్ : దేశంలో నరేంద్ర మోడీ వేవ్ నడుస్తుందన్నారు చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా ఆయన శనివారం వికారాబాద్ నియోజకవర్గం వికారాబాద్ రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. పుల్ మడ్డి, నారాయణపూర్, అత్త వెల్లి,మదన్ పల్లి, మైలర్ దేవంపల్లి గ్రామాల్లో పర్యటించిన ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ హవా కొనసాగుతోందన్నారు. ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ గారు ప్రధాని కాబోతున్నారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ఖాళీ అవుతుందని అందుకని ఆ పార్టీ నాయకులు ఇతర పార్టీలోకి వెళ్తున్నారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. యువకులంతా భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారని ఆయన తెలిపారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

# బీజేపీ విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయండి

## మేడ్చల్ జిల్లా సెక్రెటరీ పులి గొల్ల శ్రీనివాస్ యాదవ్



అల్లాపూర్, మేజర్న్యూస్ : కూకట్పల్లి నియోజకవర్గంలోని ఎన్కెఎన్ఆర్ గార్డెన్స్లో జరిగిన బీజేపీ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొనడానికి అల్లాపూర్ డివిజన్ నుంచి మేడ్చల్ జిల్లా సెక్రెటరీ పులి గొల్ల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున కార్యకర్తలతో ర్యాలీగా వెళ్లడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి బిజెపి ఎంపి అభ్యర్థి ఈటెల రాజేందర్ మరియు బిజెపి అసెంబ్లీ ఇంచార్జి మాధవరం కాంతారావు మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.

9494662279

మేనేజర్ - హెచ్ఆర్

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072